





# *Don't worry cricket fans - Strong security arrangements for conducting T20 match : Commissioner Sudhir Babu*

**(Capital Information)**

**Hyderabad,** Oct 4 :T20-2024 cricket match between India Bangladesh teams at Uppal Rajiv Gandhi Stadium on 12th of this month

Rachakonda Commissioner Sudhir Babu IPS from DCPs, ACPs, GHMC, Fire, Electricity Department and Hyderabad Cricket Association informed about the security arrangements for the upcoming T20 cricket match at Uppal Rajiv Gandhi International Stadium. A review meeting was held with the representatives.Speaking on this occasion, CP said that all necessary security precautions are being taken for the match to be held in Rachakonda Commissionerate. It is said that organizing cricket competitions in Rachakonda Commissionerate is a great opportunity, no matter how many challenges are faced, the officials have been instructed to make adequate security arrangements and make arrangements to ensure that the spectators are not inconvenienced. The management team has been advised to ensure that there is no confusion in the distribution of tickets.




Necessary parking arrangements are suggested to avoid any inconvenience to the audience. The authorities have been directed to make arrangements to avoid traffic jam on the Uppal main road without causing any problems to the movement of common motorists. It is suggested to install CCTVs in the vicinity of the stadium. It is stated that everyone's movements will be recorded in the CCTV cameras. He said that strict action will be taken against those who sell fake tickets, distribution of tickets will be done in full transparency and no rumors should be believed.

DCP Malkaj Giri Padmaja IPS, HCA President Jaganmohan Rao, HCA Vice President Daljir Singh, DCP SB Karunakar, DCP Crime Arvind Babu, SOT DCP Ramana Reddy, Women Safety DCP Usha Vishwanath, Additional DCP Shyam and others participated in this meeting

# Rachakonda police ensure tight security for T20 | CP



**| Uppal | "Bureaucrats News"** | T20-2024 cricket match between India Bangladesh teams at Uppal Rajiv Gandhi Stadium on 12th of this month. On Friday, Rachakonda Police Commissioner Sudheer Babu IPS, held a review meeting with DCPs, ACPs, GHMC, Fire, Electricity Department and representatives of Hyderabad Cricket Association at Uppal Stadium about the security arrangements for the upcoming T20 cricket match at Uppal Rajiv Gandhi International Stadium. On this occasion, DCP Malkajigiri Padmaja IPS, HCA President Jaganmohan Rao, HCA Vice President Daljir Singh, SOT DCP Ramana Reddy, Women Safety DCP Usha Vishwanath, DCP SB Karunakar, DCP Crime Arvind Babu, Additional DCP Shyam and others were present.

# అడుగడుగునా సీసీ కెమెరాలతో నిఘా

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- టీ-20 మ్యాచ్‌కు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

**ఉప్పల్:** ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 12న ఇండియా-బంగ్లాదేశ్ టీ-20 మ్యాచ్ విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. ఈ మేరకు ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, హెచ్‌సీఏ ప్రతినిధులతో కలిసి శుక్రవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సెక్యూరిటీ పరంగా ఎలాంటి లోపాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టికెట్ల పంపిణీలో గందరగోళం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అంతకుముందు డీసీపీ పద్మజ, హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్‌రావు, ఇతర విభాగాల అధికారులతో కలిసి స్టేడియంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జీర్‌సింగ్, ఎస్‌వోటీ డీసీపీ రమణా రెడ్డి, డీసీపీ ఉషావిశ్వనాథ్, ఎస్‌బీ డీసీపీ కరుణాకర్, అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్ అంతర్జాయ క్రికెట్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు**

# ఉప్పల్ టి-20 మ్యాచ్‌కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

## రాచకొండ సిపి సుధీర్‌బాబు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 4, ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12న జరుగనున్న భారత్, బంగ్లాదేశ్ టి–20 మ్యాచ్‌కు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టినట్లు రాచకొండ సిపి సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో రాచకొండ పరిధిలోని డిసిపిలు, ఎసిపిలు, జిహెచ్‌ఎంసి, ఫైర్, ఎలక్ట్రికల్, తదితర సిబ్బందితోపాటు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న టి-20 మ్యాచ్‌కు అన్ని రకాల భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశమని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తగిన విధంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. టిక్కెట్ల పంపిణీ విషయంలో ఎటువంటి గందరగోళం లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రేక్షకులకు అసౌకర్యం లేకుండా పార్కింగ్ సదుపాయం కల్పించాలని, సాధారణ వాహనాలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని సూచించారు. స్టేడియం పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరి కదలికలు సిసి కెమెరాలలో నిక్షిప్తం అవుతాయని తెలిపారు. నకిలీ టిక్కెట్లు విక్రయించే వారిపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిక్కెట్ల పంపిణీ పారదర్శకంగా సాగుతుందని ఆయన తెలిపారు.



ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు, జగన్‌మోహన్‌రావు తదితరులు

ప్రేక్షకులు ఎటువంటి పుకార్లు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి, హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, డిసిపి కరుణాకర్, క్రైం డిసిపి అరవింద్‌బాబు, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, మహిళా సెఫ్టీ డిసిపి ఉషా విశ్వనాద్, అడిషనల్ డిసిపి శ్యామ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# టీ 20 మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు

- 12న భారత్-బంగ్లా మ్యాచ్
- నేటి నుంచి టికెట్ల విక్రయం

**ఉప్పల్, న్యూస్‌టుడే:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో టీ20 క్రికెట్ మ్యాచ్ జరగనుంది. ఈనెల 12న భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రికెట్ స్టేడియంలో శుక్రవారం భద్రత, ఇతర సౌకర్యాలపై వివిధ విభాగాల అధికారులతో రాచకొండ సీపీ సుధీర్‌బాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ఉపాధ్యక్షుడు దల్జీర్‌సింగ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.

**కట్టుదిట్టమైన భద్రత:సీపీ**

ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్టుగా సీపీ సుధీర్‌బాబు తెలిపారు. టికెట్ల విషయంలోనూ ఎలాంటి గందరగోళం జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. పారదర్శకంగా టికెట్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. బ్లాక్‌లోనూ, నకిలీ టికెట్లను అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేడియం లోపల, బయట సీసీటీవీలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ

**టికెట్ల ధరలు రూ.750–15వేల వరకు..** టీ20 క్రికెట్ మ్యాచ్ టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే విక్రయించనున్నట్టుగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు తెలిపారు. పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్/అప్‌లో శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు టికెట్ల విక్రయం ఆన్‌లైన్‌లో ప్రారంభం అవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకున్న వారు ఈనెల 8 నుంచి 12 వరకు జింఖానా మైదానంలో పొందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. టికెట్ల ధరలు రూ.750 నుంచి రూ.15వేల మధ్య ఉన్నాయన్నారు.



# క్రికెట్ అభిమానులకు అసౌకర్యం కలగవద్దు

## టీ 20 మ్యాచ్ నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : కమీషనర్ సుధీర్ బాబు

హైదారాబాద్, అక్టోబర్ 04(జనంసాక్షి): రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈనెల 12న భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగనున్న టీ 20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసిపిలు, జిహెచ్ఎంసి, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశమని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు.ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ, హెచ్ సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు, హెచ్ సిఏ ఉపాధ్యక్షులు దల్జీర్ సింగ్, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డీసీపీ ఎస్ బి కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అడిషనల్ డిసిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ అభిమానులకు
# అసౌకర్యం కలగవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ కమిషనర్

ప్రభ న్యూస్, హైదరాబాద్ : ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో 12న భారత్ బంగ్లాదేశ్ జట్ల మధ్య టీ20-2024 క్రికెట్‌మ్యాచ్ ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న టీ20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసీపీలు, జీహెచ్ఎంసీ, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్నిరకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజ, హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు, ఎస్ఓటి డీసీపీ రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అడిషనల్ డీసీపీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు

## ● రాచకొండ సీపీ సుధీర్‌బాబు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ స్టేడియంలో ఈనెల 12న జరిగే ఇండియా- బంగ్లాదేశ్ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. శుక్రవారం డీసీపీలు, ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సీపీ సమీక్ష నిర్వహించారు. నకిలీ టికెట్లు విక్రయించే వారిపై నిఘా ఉంచామని, ఎలాంటి వదంతులను నమ్మొద్దని సూచించారు.